నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



రాష్ట్రంలో మరో వారం రోజులు రాత్రి కర్ఫ్యూ పొడిగింపు

హైదరాబాద్ , మే 7: రాష్ట్రంలో రాత్రి కర్ఫ్యూను మరో వారం రోజుల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఈ నెల 15వ తేదీ ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ కొనసాగనుంది. మొదట్లో 8వ తేదీ వరకు కర్ఫ్యూని పొడిగించిన ప్రభుత్వం తాజాగా మరోవారం పాటు పొడిగిస్తూ ఆదేశాలు వెలువరించింది. పెళ్లిళ్లకు వంద మంది మించి హాజరుకారాదంది. అంత్యక్రియల్లో 20 మందికి మించి పాల్గొనరాదని తెలిపింది. సామాజిక, రాజకీయ, క్రీడా, వినోద, విద్య, మత, సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధం విధించింది. ప్రజలు భౌతికదూరం పాటించడం, మాస్కులు తప్పనిసరి అని పేర్కొంది.

హైదరాబాద్ | శనివారం 8-5-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 232 | పేజీలు: 4 | వెల: రూ.1/-

సీఎంగా బాధ్యతలు చేపట్టిన స్టాలిన్.. కరోనా సాయం ఫైలుపై తొలి సంతకం

చెన్నై, మే 7: : తమిళనాడులో డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు చెన్నైలోని తమిళనాడు సెక్రెటేరియట్‌కు వెళ్లిన ఆయన సీఎం కుర్చీలో ఆసీనులై బాధ్యతల స్వీకార పత్రంపై సంతకం చేశారు. అంతకుముందు ఆయన రాజ్‌భవన్‌లో తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. గవర్నర్ భన్వరి లాల్ పురోహిత్ ఆయన చేత ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన తన తండ్రి కరుణానిధి స్మృతి వనం దగ్గరికి వెళ్లి నివాళులర్పించారు. అక్కడి నుంచి నేరుగా సెక్రెటేరియట్‌కు వచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

ఉచితంగా కరోనా పరీక్షలు

ఈ సందర్భంగా ఆయన కరోనా సాయం ఫైలుపై తొలి సంతకం చేశారు. దాంతో కరోనా సాయం కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.4000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. ఈ ఆర్థిక సాయాన్ని మే, జూన్ నెలల్లో రెండు విడుతలుగా రెండేసి వేల చొప్పున అందించనున్నారు. మొదటి విడుత రూ.2000 చొప్పున ఈ నెలలోనే ఇవ్వనున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన బీమా కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ కరోనా చికిత్సలకు అయ్యే ఖర్చు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని స్టాలిన్ ప్రకటించారు.

లీటర్ పాలపై రూ.3 తగ్గింపు

అంతేగాక, సిటీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఫైలుపై కూడా స్టాలిన్ సంతకం చేశారు. పాల ధరలను కూడా ఆయన తగ్గించారు. ప్రతి లీటర్ పాలపై రూ.3 చొప్పున తగ్గించనున్నట్లు వెల్లడించారు.

పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి

న్యూఢిల్లీ, మే 7: కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్ అధినేత ఎన్ రంగస్వామి ప్రమాణస్వీకారం చేశారు. ఇంచార్జి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఈ మధ్యాహ్నం రాజ్ భవన్ లో రంగస్వామి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కొద్ది మంది మాత్రమే హాజరయ్యారు. కొవిడ్ నిబంధనలకు అనుగుణంగా ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. పుదుచ్చేరి సీఎంగా ప్రమాణం చేసిన రంగసామికి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళిసైతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

పుదుచ్చేరిలో మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా ఎన్డీయే కూటమి 16 స్థానాలు గెలిచింది. ఏప్రిల్ 6న జరిగిన ఎన్నికల్లో ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేసిన 16 స్థానాల్లో పదింటిని గెలుచుకుంది. ఎన్ఆర్ కాంగ్రెస్ మిత్రపక్షం బీజేపీ తొమ్మిది స్థానాల్లో పోటీ చేయగా.. 6 చోట్ల విజయం సాధించింది. మరో ఆరుగురు స్వతంత్రులు గెలుపొందగా.. వారంతా రంగస్వామి మద్దతుదారులే కావడం గమనార్హం. డీఎంకే 13 స్థానాల్లో పోటీ చేయగా ఆరు, కాంగ్రెస్ 14 స్థానాల్లో పోటీ చేయగా.. 2 సీట్లు దక్కాయి. కాగా, కేంద్ర పాలిత ప్రాంతం యానాం నుంచి పుదుచ్చేరి సీఎం అభ్యర్థి రంగస్వామి పోటీ చేయగా.. అనూహ్య రీతిలో ఆయన యానాంలో ఓడిపోయారు. స్వతంత్ర అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస్ 656 ఓట్ల తేడాతో రంగస్వామిపై గెలుపొందారు.

జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌కు ఏపీ సీఎం జగన్ కౌంటర్

హైదరాబాద్ , మే 7: ప్రధాని నరేంద్ర మోడీపై జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ చేసిన వ్యాఖ్యలపై ఏపీ సీఎం జగన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. కరోనా పరిస్థితుల్లో రాజకీయాలు సరికాదంటూ చురకలంటించారు. దేశ వ్యాప్తంగా కరోనా విజృంభిస్తున్న దృష్ట్యా ఆయా రాష్ట్రాల్లో పరిస్థితులను తెలుసుకోడానికి ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల సీఎంలతోపాటు, ఒడిశా, జార్ఖండ్, ఏపీ ముఖ్యమంత్రులకు గురువారం ఫోన్ చేశారు.

సమావేశంలో ఆయా రాష్ట్రాల్లో కరోనా పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సమావేశం అనంతరం జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ప్రధాని తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు.

"ఈ రోజు గౌరవనీయులైన ప్రధాని నాకు ఫోన్ చేశారు. ఆయన మనసులో ఉన్నదే మాట్లాడారు. కరోనా కట్టడికి ఏం చేయాలో చెప్పి మా విషయాలు కూడా వింటే బాగుండేదని సీఎం సోరెన్ ట్వీట్ చేశారు. ఈ వ్యాఖ్యలకు ఏపీ సీఎం జగన్ శుక్రవారం ట్విట్టర్ వేదికగా తప్పుబట్టారు.

"ప్రియమైన హేమంత్ సోరెన్, మీరంటే నాకు చాలా గౌరవం.. ఓ సోదరుడిలా మీకు అభ్యర్థిస్తున్నా.. మన మధ్య ఎన్ని విబేధాలున్నా.. ఇలాంటి సందర్భాల్లో రాజకీయాలు జాతిని బలహీనపరుస్తాయి. ఇతరులపై వెలెత్తి చూపే సమయం ఇది కాదు. కొవిడ్‌పై జరుగుతున్న పోరులో అందరం కలిసికట్టుగా ప్రధానికి మద్దతుగా నిలవాలి" అని సీఎం జగన్ ట్వీట్ చేశారు.

చరిత్రలో నేటినిజం



కం॥ చలచిత్ర రంగమందున
పటపాత్రలు నటించి ప్రఖ్యాతి గానన్
పటపట గడగిన మనిషిగ
"చలపతిరావు"ను తలతురు సద్గుణశాలిగా !!

-రాధశ్రీ
సెల్: 9494481210

(మే 8 తెలుగు సినిమా నటుడు "చలపతిరావు" జననం..)

కొలువుదీరిన 2 కార్పొరేషన్లు, 5 మున్సిపాలిటీలు.. మేయర్లు, చైర్మన్లు

హైదరాబాద్ , మే 7: తెలంగాణలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు సిద్దిపేట, జడ్చర్ల, అచ్చంపేట, కొత్తూరు, నకిరేకల్ మున్సిపాలిటీల కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్ల ప్రమాణస్వీకార కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది. అంతకుముందు కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు. కొవిడ్ నిబంధనలకు అనుగుణంగా జరిగిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమాల్లో ఆయా జిల్లాల మంత్రులు, టీఆర్ఎస్ ఎన్నికల పరిశీలకులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ప్రమాణం చేసిన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్లతో పాటు కౌన్సిలర్లు, వార్డు మెంబర్లకు మంత్రులు, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలకే పట్టాభిషేకం

గ్రేటర్ వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ మేయర్లు, డిప్యూటీ మేయర్ల పదవులు మహిళలనే వరించాయి. ఇక సిద్దిపేట, కొత్తూరు మున్సిపాలిటీల చైర్మన్ పదవులు మహిళలకు దక్కగా, జడ్చర్ల మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కూడా మహిళలకే వరించాయి.

అచ్చంపేట, నకిరేకల్ మున్సిపాలిటీల వైస్ చైర్మన్ పదవులను మహిళలు దక్కించుకున్నారు. మొత్తంగా ఈ రెండు కార్పొరేషన్లు, ఐదు మున్సిపాలిటీల్లో మహిళలకే పట్టాభిషేకం జరిగింది.గ్రేటర్ వరంగల్ మేయర్‌గా గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్‌గా రిజ్వానా షమీమ్, ఖమ్మం కార్పొరేషన్ మేయర్‌గా పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్‌గా ఫాతిమా జోహ్రా ప్రమాణస్వీకారం చేశారు.

వరంగల్ మేయర్‌గా గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్‌గా రిజ్వానా షమీమ్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్‌గా రిజ్వానా షమీమ్ ప్రమాణస్వీకారం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్, ఇంద్రకరణ్ రెడ్డితో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గుండు సుధారాణి 29వ డివిజన్ నుంచి గెలుపొందగా, రిజ్వానా షమీమ్ 36వ డివిజన్ నుంచి గెలుపొందారు.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా, టీఆర్ఎస్ 48, బీజేపీ 10, కాంగ్రెస్ 4, ఇతరులు 4 స్థానాల్లో గెలుపొందారు.

ఖమ్మం మేయర్‌గా పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్‌గా ఫాతిమా జోహ్రా

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్‌గా ఫాతిమా జోహ్రా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్‌తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. పునుకొల్లు నీరజ 26వ డివిజన్ నుంచి గెలుపొందగా, ఫాతిమా జోహ్రా 37వ డివిజన్ నుంచి గెలుపొందారు.

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 60 స్థానాలకు టీఆర్ఎస్ 45 డివిజన్లలో, కాంగ్రెస్ 10, ఇతరులు 5 డివిజన్లలో గెలుపొందగా, బీజేపీ ఒక డివిజన్‌లో మాత్రమే గెలిచింది.

సిద్దిపేట మున్సిపల్ చైర్మన్‌గా కడవేర్గు మంజుల, వైస్ చైర్మన్‌గా కనకరాజు

సిద్దిపేట మున్సిపల్ చైర్మన్‌గా కడవేర్గు మంజుల, వైస్ చైర్మన్‌గా కనకరాజు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు, ఎన్నికల పరిశీలకులు వంటేరు ప్రతాప్ రెడ్డి, రవీందర్ సింగ్‌తో పాటు పలువురు టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సిద్దిపేట మున్సిపాలిటీలో మొత్తం 43 వార్డులకు గానూ టీఆర్ఎస్ 36, బీజేపీ 1, ఇతరులు 6 స్థానాల్లో గెలుపొందారు. టీఆర్ఎస్ రెబల్స్ అందరూ మంత్రి హరీష్ రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు.

అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎడ్ల నర్సింహ గౌడ్, వైస్ చైర్మన్‌గా శైలజా విష్ణువర్ధన్ రెడ్డి

అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎడ్ల నర్సింహ గౌడ్, వైస్ చైర్మన్‌గా శైలజా విష్ణువర్ధన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఎడ్ల నర్సింహ గౌడ్ 16వ వార్డు, శైలజ 19వ వార్డు నుంచి గెలుపొందారు. చైర్మన్, వైస్ చైర్మన్ల ప్రమాణస్వీకారానికి స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అచ్చంపేట మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు గానూ టీఆర్ఎస్ 13, కాంగ్రెస్ 6, బీజేపీ ఒక వార్డులో గెలిచారు.

జడ్చర్ల మున్సిపాలిటీ చైర్మన్‌గా లక్ష్మీ రవీందర్, వైస్ చైర్మన్‌గా సారికా రామ్మోహన్

జడ్చర్ల మున్సిపాలిటీ చైర్మన్‌గా లక్ష్మీ రవీందర్, వైస్ చైర్మన్‌గా సారికా రామ్మోహన్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు. లక్ష్మీ రవీందర్ 8వ వార్డు, సారికా 15వ వార్డు నుంచి గెలుపొందారు.

జడ్చర్ల మున్సిపాలిటీలో మొత్తం 27 వార్డులు ఉండగా, టీఆర్ఎస్ 23, బీజేపీ రెండు, కాంగ్రెస్ రెండు వార్డుల్లో గెలిచింది.

కొత్తూరు మున్సిపాలిటీ చైర్మన్‌గా బాతుక లావణ్య యాదవ్, వైస్ చైర్మన్‌గా డోలీ రవీందర్

కొత్తూరు మున్సిపాలిటీ చైర్మన్‌గా బాతుక లావణ్య యాదవ్, వైస్ చైర్మన్‌గా డోలీ రవీందర్ ప్రమాణస్వీకారం చేశారు. లావణ్య యాదవ్, డోలీ రవీందర్ 8, 12వ వార్డుల నుంచి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు.

కొత్తూరు మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు గానూ, టీఆర్ఎస్ 7, కాంగ్రెస్ 5 వార్డుల్లో గెలిచింది.

నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్‌గా రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా ఉమారాణి

నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్‌గా రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా శెట్టి ఉమారాణి ప్రమాణస్వీకారం చేశారు. రాచకొండ శ్రీనివాస్ 19వ వార్డు, శెట్టి ఉమారాణి 11వ వార్డు నుంచి గెలుపొందారు.

నకిరేకల్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా, 11 వార్డుల్లో టీఆర్ఎస్, రెండు వార్డుల్లో కాంగ్రెస్, ఇతరులు ఏడు వార్డుల్లో గెలుపొందారు.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్‌గా రిజ్వానా షమీమ్

ఖమ్మం మేయర్‌గా పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్‌గా ఫాతిమా జోహ్రా

సిద్దిపేట మున్సిపల్ చైర్మన్‌గా కడవేర్గు మంజుల, వైస్ చైర్మన్‌గా కనకరాజు

అచ్చంపేట మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎడ్ల నర్సింహ గౌడ్, వైస్ చైర్మన్‌గా శైలజా విష్ణువర్ధన్ రెడ్డి

జడ్చర్ల మున్సిపాలిటీ చైర్మన్‌గా లక్ష్మీ రవీందర్, వైస్ చైర్మన్‌గా సారికా రామ్మోహన్

కొత్తూరు మున్సిపాలిటీ చైర్మన్‌గా బాతుక లావణ్య యాదవ్, వైస్ చైర్మన్‌గా డోలీ రవీందర్

నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్‌గా రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా ఉమారాణి

భారత్‌కు 10 వేల ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను పంపిన ఐరాస

జెనీవా, మే 7: : కరోనా వైరస్ మహమ్మారిని ఎదుర్కోవటానికి ఐక్యరాజ్య సమితి యొక్క వివిధ ఏజెన్సీలు 10,000 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, 10 మిలియన్ల మాస్కులను భారతదేశానికి పంపింది. ఐక్యరాజ్య సమితి బృందాలు జాతీయ, స్థానిక స్థాయిలో అధికారులతో సహకరిస్తున్నాయని యూఎన్ సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఐక్యరాజ్య సమితి బృందం వెంటిలేటర్లతోపాటు ఆక్సిజన్ ఉత్పత్తి ప్లాంటును కూడా కొనుగోలు చేసింది. అలాగే, యురోసెఫ్ కరోనా వ్యాక్సిన్ కోసం కోల్డ్ చైన్ పరికరాలను కూడా అందిస్తున్నది.

మహమ్మారిని ఎదుర్కోవడంలో సహాయపడటానికి వేలాది మంది ప్రజారోగ్య నిపుణులను యూఎన్ నియమించింది. 1,75,000 టీకాల కేంద్రాలను పర్యవేక్షించడానికి యునిసెఫ్, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం సహాయం చేస్తున్నాయి. భారతదేశంలో కరోనా వైరస్ ప్రమాదకరమైన పరిస్థితిని యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హెన్రిటా ఫోర్ ముందే హెచ్చరించారు.

కరోనా నేపథ్యంలో ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా తొమ్మిదిన్నర మిలియన్లకు పైగా కరోనా వ్యాక్సిన్లను పంపిణీ చేయడంలో విమానాశ్రయాలు ప్రత్యేక పాత్ర పోషించాయని భారత ఎయిర్‌పోర్ట్ అథారిటీ (ఏఏఐ) పేర్కొన్నది. టీకా సరుకులను వృధా చేయకుండా ఉండటానికి కలిసి పనిచేయడం, కోల్డ్ చైన్‌ను నిర్వహించడానికి వీలైనంత తక్కువ సమయంలో వాటిని రాష్ట్ర ఆరోగ్య శాఖకు అప్పగిస్తున్నట్లు తెలిపింది. విమానం ల్యాండ్ అయిన మూడు నుంచి 20 నిమిషాల్లోనే వ్యాక్సిన్ల ను సంబంధిత విభాగాలకు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఏఏఐ పేర్కొన్నది.

కరోనాతో మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థికసాయం

హైదరాబాద్, మే 7: : కరోనాతో మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు తక్షణ ఆర్థికసాయంగా రూ. 2 లక్షలు అందజేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబాలు మే 10వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారితో కరోనా మరణ ధృవీకరణ పత్రం, అక్రిడేషన్ కార్డు, కరోనా పాజిటివ్ రిపోర్టులతో పాటు ఆయా జిల్లాల డీపీఆర్‌వోలు ధృవీకరించవలసి ఉంటుందన్నారు. దరఖాస్తులు పంపాల్సిన చిరునామా.. కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి, హైదరాబాద్. చిరునామా : ఇంటి నెం 10-21, సమాచార భవన్, 2వ అంతస్తు, ఏసీ గార్డ్స్, మాసాబ్ ట్యాంక్, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ కాంప్లెక్స్, హైదరాబాద్. ఇతర వివరాలకు 040-23298672/74 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టీయూడబ్ల్యూజే), ఇతర జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకోవడమైందని అల్లం నారాయణ తెలిపారు. సెకండ్ వేవ్ ఉధృతిలో కేవలం గత 10 రోజుల వ్యవధిలోనే 15 మంది జర్నలిస్టులు కరోనా బారిన పడి మృతిచెందిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా కొత్తగా 200 మంది జర్నలిస్టులు కరోనా బారిన పడిన వారికి కూడా నేటి నుంచి తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

01.06.2021 నుండి తప్పనిసరిగా యుడీఐడీ పోర్టల్ ద్వారానే దివ్యాంగుల ఆన్‌లైన్ ధ్రువీకరణ

హైదరాబాద్ , మే 7: భారత ప్రభుత్వపు దివ్యాంగుల సాధికారత శాఖ (డీఈపీడబ్ల్యుడీ), 05.05.2021 తేదీన గెజిట్ నోటిఫికేషన్ ఎస్ఓ 1736 (ఈ) ని జారీ చేసింది. దీని ప్రకారం అన్ని రాష్ట్రాలు / యుటీలు యుడీఐడీ పోర్టల్ ఉపయోగించి మాత్రమే ఆన్‌లైన్ విధానం ద్వారా దివ్యాంగ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయలని పేర్కొంది. దీనిని 01.06.2021 నుండి తప్పనిసరి చేసింది. దివ్యాంగుల

హక్కులకు సంబంధించి ఆర్‌పీడబ్ల్యుడీ చట్టం- 2016 కింద డిజేబులిటీ రూల్స్-2017ను కేంద్ర ప్రభుత్వం 15.06.2017న నోటిఫై చేసింది. ఇందులోని రూల్ 18(5) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం / యుటీ అధికారులు ఆన్‌లైన్ విధానంలో వైకల్యం యొక్క ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడం తప్పనిసరి చేసేందుకు.. సంబంధించి ఒక నిర్దిష్టమైన తేదీని ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సామాజిక న్యాయం, సాధికారత మంత్రుత్వ శాఖ నేతృత్వంలోని దివ్యాంగుల

కేంద్ర సలహా బోర్డు 26.11.2020న జరిపిన చివరి సమావేశం ఈ అంశాన్ని చర్చించింది. 01.04.2021 నుండి ఆన్‌లైన్ దివ్యాంగత అంశం ధ్రువీకరణను తప్పనిసరి చేస్తూ సిఫారసు చేసింది. అయితే మార్చి-ఏప్రిల్,2021 మధ్య కాలంలో కొన్ని రాష్ట్రాలు / యుటీలలో ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఆన్‌లైన్ ధ్రువీకరణ ఇప్పుడు 01.06.2021 నుండి తప్పనిసరి చేయబడింది. ఆయా రాష్ట్రాలు / యుటీలలో దివ్యాంగుల విషయాలను పర్యవేక్షించి ఆరోగ్య శాఖ, ఇతర డిపార్ట్‌మెంట్ల వారు ఈ నోటిఫికేషన్ యొక్క సమ్మతిని నిర్ధారించడానికి తక్షణ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. యుడీఐడీ ప్రాజెక్ట్ 2016 నుండి అమలులో ఉంది. యుడీఐడీ పోర్టల్ (లిలిలి.బలిజీలశ్రీజీఎఎజీనిఇజీతీట.ణనీల.తిని) లో పనిచేసేందుకు వీలుగా అన్ని రాష్ట్రాలు / యుటీలకు చెందిన సంబంధిత డీఈపీడబ్ల్యుడీ అధికారులకు శిక్షణ ఇచ్చింది. ఆన్‌లైన్ మోడ్‌కు మార్చడానికి రాష్ట్రాలు/ యుటీలకు తగిన సమయం ఇవ్వబడింది. ఇది 01.06.2021 నుండి దివ్యాంగత యొక్క ధ్రువీకరణ యొక్క పూర్తి డిజిటలైజేషన్‌ను నిర్ధారిస్తుంది, దేశ వ్యాప్తంగా ప్రామాణికతను సాధించడానికి సర్టిఫికేట్ యొక్క వాస్తవికతలను సరిపోల్చుకోవడానికి ఆచరణీయమైన యంత్రాంగాన్ని అందించడంతో పాటు, దివ్యంగనుల ప్రయోజనం కోసం ప్రక్రియను సరళీకృతం చేస్తుంది.

సెప్టెంబరులో థర్డ్ వేవ్?

హైదరాబాద్ , మే 7: ఇప్పటికే సెకండ్‌వేవ్‌తో అల్లకల్లోలం అవుతున్న మహారాష్ట్రలో జూన్, జులై నెల్లో థర్డ్ వేవ్ విరుచుకుపడే ప్రమాదముందని అక్కడి ప్రభుత్వం అంచనా వేస్తోంది. అదే జరిగితే తె?లుగు రాష్ట్రాల్లో థర్డ్ వేవ్ సులువుగా వ్యాప్తి చెందే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఆగస్టు, సెప్టెంబరులో థర్డ్ వేవ్ విరుచుకుపడే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కరోనా సెకం డ్ వేవ్ తర్వాత థర్డ్ వేవ్‌ను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఈ పరి స్థితులు అనివార్యమని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే కరోనా సెకం డ్‌వేవ్‌తో రాష్ట్రం అల్లకల్లోలమవుతోంది. ఈ తరుణంలో థర్డ్ వేవ్ కూడా అని వా ర్యమని వస్తున్న వార్తులు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే థర్డ్ వేవ్ ఏ నె లలో, ఏ సమయంలో వ్యాప్తి చెందుతుందన్న అంశంపై కచ్చితమైన అంచనాలు లేవు. వైరస్ మ్యుటెంట్లు వేగంగా జరుగుతున్నందునే థర్డ్ వేవ్ ప్రమాదం పొంచి ఉంది.

ఎన్440కే కొత్త వేరియంట్ కాదు: సీసీఎంబీ

కరోనా కొత్త వేరియంట్ ఎన్440కే వేరియంట్ కొత్తది కాదని సీసీఎంబీ స్ పష్టం చేసింది. ఎన్440కే వేరియంట్‌పై క్లారిటీ ఇస్తూ గురువారం ట్వీట్ చేసింది. కరోనా వేరియంట్లలో ఎన్440కే కొత్త వేరియంట్ అని వార్తలు వస్తున్న నేపథ్యం లో గతేడాది కూడా ఈ వేరియంట్‌ను గుర్తించామని తెలిపింది. ఎన్440కే వైర స్ ప్రభావం పూర్తిగా తగ్గిపోయినట్లు తమ పరిశోధనల్లో తేలిందని, గతేడాది దక్షిణాదిలో ఈ రకం వేరియంట్ వ్యాప్తిని గుర్తించినట్లు సీసీఎంబీ చెప్పింది.

ఎన్440కే తగ్గుముఖం? డబుల్‌మ్యుటెంట్ వేరియంట్లు రంగ ప్రవేశం

తెలంగాణలో కరోనా వైరస్ అడ్డూ అదుపు లేకుండా విస్తరిస్తోంది. పాజిటివ్ కేసుల్లో అనూహ్య పెరుగుదలకు ఎన్440కే వేరియంటే కారణమని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎన్440కే వేరియంట్ తగ్గుముఖం పడుతుండగా? దాని స్థానంలో కొత్తగా బీ1677, బీ1617 డబుల్ మ్యుటెంట్ విజృంభిస్తోందని అని నిపుణులు తేల్చారు. రాష్ట్రంలో 83శాతం వైరస్ వ్యాప్తిమహారాష్ట్ర వేరియంట్ బీ1617 కారణంగాన???నని ఐసీఎంఆర్ శాస్త్రవేత్త డా. కిరణ్ మాదల చెప్పారు.

గ్రామాల్లో కరోనా నివారణపై అవగాహన కల్పించాలి

హైదరాబాద్ , మే 7: కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి. ప్రజలకు కరోనా వ్యాప్తి, నివారణ, చికిత్సలపై అవగాహన కల్పించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి జిల్లాల్లోని పరిస్థితులను ఆయా జిల్లా కలెక్టర్లు, అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఫీవర్ సర్వే జరుగుతున్న నేపథ్యంలో జ్వరం ఉన్నట్లు తేలితే వెంటనే వారికి కొవిడ్ పరీక్షలు నిర్వహించాలని మంత్రి తెలిపారు. తగిన చికిత్స అందించాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన మందులు, వైద్య సిబ్బంది, బెడ్స్ కొరత లేకుండా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ.. నివేదికలు రూపొందించి పంపించాలని మంత్రి ఆదేశించారు.

కొవిడ్ పై ప్రజల్లో అవగాహన కల్పించడంలో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని, వారిని భాగస్వామ్యం చేయాలని సూచించారు. కరోనా బారిన పడి ఇంట్లో ఎవరూ లేని తల్లిదండ్రుల పిల్లల సంరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా చైల్డ్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామన్నారు.

ఎవరైనా తల్లిదండ్రులకు కరోనా వచ్చి పిల్లలు ఒంటరిగా ఉండే పరిస్థితి వస్తే..వారిని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్సిట్ హోమ్స్ లలో పెట్టి అవసరమైన వసతులను కల్పించి సంరక్షించాలని చెప్పారు.

జిల్లాలో కరోనా బారిన పడ్డ తల్లిదండ్రుల పిల్లల్ని ఇంటి దగ్గర నుంచి ట్రాన్సిట్ హోమ్ కు తీసుకురావడానికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో వెంటనే ఉత్తర్వులు అమలు చేసి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.

కొవిడ్ విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే 24 గంటలు తాను అందుబాటులో ఉంటాను. వెంటనే సమస్యను తన దృష్టికి తీసుకురావాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదని మంత్రి తెలిపారు.

ప్రపంచ శాంతి స్థాపనలో రెడ్ క్రాస్ సంస్థ

(08 మే 'ప్రపంచ రెడ్ క్రాస్ దినం' సందర్భంగా)

నోబెల్ శాంతి పురస్కార గ్రహీత హెన్రీ డ్యునాంట్ 'ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ రెడ్ క్రాస్' సంస్థను ప్రారంభించారు. హెన్రీ డ్యునాంట్ 08 మే 1828 రోజున జన్మించారు. వీరి సేవలకు గుర్తుగా ప్రతి ఏటా 08 మే రోజున 'ప్రపంచ రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రిసెంట్ దినం' ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుట ఆనవాయితీగా మారింది. అంతర్జాతీయ రెడ్ క్రాస్ మరియు రెడ్ క్రిసెంట్ ఉద్యమ సూత్రాలను ప్రపంచ మానవాళికి వివరించే ప్రయత్నాలలో భాగంగా 'వరల్డ్ రెడ్ క్రాస్ డే' పాటించుట జరుగుచున్నది. 1863లో జెనీవా సమావేశంలో రెడ్ క్రాస్ కమిటీ ఆఫ్ ఇంటర్నేషనల్ స్థాపించుటలో హెన్రీ డ్యునాంట్ పాత్ర ప్రధానమైనది. మె?దటి ప్రపంచ యుద్ధం మిగిల్చిన మారణహోమం మరియు క్షతగాత్రుల హాహాకారాలకు చలించిన రెడ్ క్రాస్ సంస్థ శాంతి స్థాపన మరియు అవసరార్థులకు అమూల్య ఉచిత సేవలను అందించి, ప్రపంచ దృష్టిని ఆకర్షించడం జరిగింది.

8 మే 1948న ప్రారంభమైన 'ప్రపంచ రెడ్ క్రాస్ దినం' వేడుకలను ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం, రెడ్ క్రాస్ ఉద్యమ లక్ష్యాలను అవగాహన చేసుకోవడం, పౌరసమాజం సంఘీభావం తెలుపడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా మానవ వేదనలను చెరుపుతూ, ప్రాణాపాయాలను తగ్గిస్తూ, మానవ హక్కుల స్థాపన మరియు వ్యక్తి గౌరవాన్ని కాపాడటం లాంటి ఆదర్శ సేవలను రెడ్ క్రాస్ సంస్థలు స్వచ్ఛందంగా తీసుకుంటాయి. ప్రకృతి విపత్తులైన భూకంపాలు, వరదలు, తుఫానులు లాంటివి జరిగిన సందర్భాలలో ప్రాణ, ఆస్తి నష్టాలను కాపాడడం అనాదిగా జరుగుచున్నది. స్వేచ్ఛ-స్వాతంత్ర్యత, మానవీయత, నిష్పాక్షికత, తటస్థత, విశ్వవ్యాప్తత, ఏకత మరియు స్వచ్ఛందత అనే సూత్రాల పునాదులపై రెడ్ క్రాస్ సేవలు విస్తరించబడ్డాయి. నేటి ప్రపంచవ్యాప్తంగా ఆకలి చావులు, హక్కుల ఉల్లంఘనలు, అణచివేతలు, సాయుధ పోరాటాలు, మారణహోమాలు, అంటువ్యాధులు, ప్రాంతీయ పోరాటాలు, కరువుకాటకాలు, ప్రకృతి ప్రళయాలు లాంటి అవాంఛనీయ ఘటనలు జరుగుతూనే ఉన్నాయని, ఆయా సందర్భాలలో ప్రపంచ నలుమూలల విస్తరించబడిన రెడ్ క్రాస్ సంస్థలు అద్వితీయ సేవలు అందిస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా 170 దేశాల్లో విస్తరించబడిన రెడ్ క్రాస్ సంస్థల్లో 95 మిలియన్ల స్వచ్ఛంధ కార్యకర్తలు అవసరార్థులకు అవిశ్రాంత సేవలు అందించగా 240 మిలియన్ల అభాగ్యులు లబ్ది పొందడం జరిగింది. ప్రపంచ రెడ్ క్రాస్ దినం సందర్భంగా పౌరసమాజం జనానికి అవసరమైన సేవలను ఉచితంగా అందించాలి. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, అవగాహనలు, అన్నదానాలు, అనాథాశ్రమాలకు చేయూత, సామాజిక చైతన్యం, అవయవదాన ప్రతిజ్ఞలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు లాంటివి స్వచ్ఛందంగా చేపట్ట వచ్చు. విద్యాలయాల్లో బాలలు మరియు యువతకు నిస్వార్థసేవల పట్ల రుచిని పరిచయం చేయాలి.

ప్రథమ ప్రపంచ యుద్ధంలో గాయపడిన భారతీయ సైనికులకు 'సంయుక్త యుద్ధ కమిటీ (సెయింట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ మరియు బ్రిటీష్ రెడ్ క్రాస్ సౌజన్యంతో)' నేతృత్వంలో ఉపశమన చర్యలు చేపట్టారు. 03 మార్చి 1920న 'ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ'ని స్థాపించారు. నేడు భారతదేశవ్యాప్తంగా 700లకు పైగా శాఖలతో రెడ్ క్రాస్ సేవలు అందిస్తున్నారు. ప్రకృతి విపత్తులను నివారించలేకున్నా దానిని తట్టుకోవడానికి విపత్తు నిర్వహణ వ్యవస్థలను సిద్ధం చేసుకోవచ్చు. యువతలో సేవా ప్రవృత్తిని నింపే సంస్థల్లో రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్స్, రోటరీ క్లబ్స్, యన్‌యస్‌యస్, యన్‌సిసి లాంటివి ప్రపంచవ్యాప్తంగా నిస్వార్థ ఉచిత సమాజ అవసర సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నాయి. నేను నా కోసమే కాదు మీ కోసం కూడా అనే భావనను అందరూ జీర్ణించుకోవాలి. మన జీవితాలకు ఓ పరమార్థం ఉండేలా, అభాగ్యులక అక్కున చేర్చుకునేలా, పరహితం కోసం కొంత సమయాన్ని వెచ్చించేలా మన జీవితాలను నిర్మించుకోనుటలో లభించే తృప్తి అనిర్వచనీయం. కోవిడ్-19 మహమ్మారి సృష్టించిన విపత్తు సమయమిది. నేడు రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంధ సంస్థలతో పౌరసమాజం కలిసి పలు రకాలైన సేవలను నిర్భాగ్యులకు అందించే ప్రయత్నాలు చేద్దాం. ఆకలిగా ఉన్నపుడు ఓ ముద్ద అన్నం, దప్పికగా ఉన్నపుడు ఓ గుక్కెడు నీరు, భయకంపితులైనపుడు ధైర్యాన్ని నూరిపేయడం, అవసరార్థులకు రక్తదానం లాంటి ఏ చిన్న సేవ చేసినా కొండంత తృప్తి అనుభవంలోకి వస్తుందని గుర్తుంచుకొని పరహిత ఆలోచనలకు పదును పెడదాం. మానవీయతను రుచి చూపుదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

అహ్మదాబాద్‌లోని పీఎం కేర్ కొవిడ్ ఆసుపత్రికి (ధన్వంతరి) డబ్ల్యూఎన్‌సీ నుంచి అదనపు నౌకాదళ సిబ్బంది కేటాయింపు

న్యూఢిల్లీ, మే 7: కొవిడ్‌పై పోరాటాన్ని ఉద్ధృతం చేసేందుకు నైపుణ్యమున్న మానవ వనరుల రూపంలో సామర్థ్యాన్ని పెంచే చర్యల్లో భాగంగా, పశ్చిమ నౌకాదళ స్థావరం నుంచి 41 మందిని ఈ నెల 6న అహ్మదాబాద్‌లోని పీఎం కేర్ కొవిడ్ ఆసుపత్రికి (ధన్వంతరి) కేటాయించారు. వైద్యాధికారులు, నర్సింగ్ అధికారులు, పారామెడికల్, సహాయ సిబ్బంది ఈ బృందంలో ఉన్నారు.

గత నెల 29న కేటాయించిన 57 మంది సిబ్బందికి వీరు అదనం.

వీరు రెండు నెలలపాటు అక్కడే ఉండి, కొవిడ్ రోగుల నిర్వహణలో సాయం చేస్తారు.

ప్రతి దవాఖానలో చార్జీల వివరాలు ఏర్పాటు చేయాలి : డీఐజీ రంగనాథ్

నల్లగొండ, మే 7: : కరోనా విపత్కర సమయంలో డాక్టర్లు అందిస్తున్న సేవలు అనిర్వచనీయమని, అదే సమయంలో స్కానింగ్ సెంటర్లు, దవాఖానల యాజమాన్యాలు మానవతా వాదంతో కొవిడ్ రోగులకు సేవలం దించాలని డీఐజీ ఏవీ రంగనాథ్ కోరారు. అత్యధిక చార్జీలు వసూలు చేసే ఆస్పత్రులపై చర్యలు తీసుకు ంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన చార్జీలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించిన పలు దవాఖానలపై దేవరకొండలో ఆక్సిజన్ సరఫరాకు అధిక చార్జీ వసూలు చేస్తున్న విగ్రహాల ఆనంద్‌పై కేసు నమోదు చేశామని చెప్పారు. మిర్యాలగూడలోని శ్రీసాయి సూర్య దవాఖానలో 36 డోసుల రెమిడిసివర్ ఇంజక్షన్లను సీజ్ చేశామని తెలిపారు.

ప్రభుత్వం నిర్ణయించిన చార్జీలు ఇలా..

కొవిడ్ చికిత్స, ఇతర అంశాలకు తీసుకోవాల్సిన చార్జీలపై తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది.అందుకు అనుగుణంగా దవాఖాన యాజమాన్యాలు చార్జీలు వసూలు చేయాలి. సాధారణ వార్డు, ఐసోలేషన్, నిర్దేశించిన పరీక్షలకు రూ. 4 వేలు, ఐసీయూతో ఐసోలేషన్, ఈసీజీ ఎక్స్ రే, మందులు ప్యాకేజీకి రూ. 7,500, వెంటిలేటర్‌తో కూడిన ఐసీయూ చికిత్స, రోగికి భోజనం, నిర్దేశించిన వైద్య పరీక్షలకు రూ. 9 వేలు చార్జీ చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఖీ-ఖఅఖీ పరీక్ష దవాఖానలో చేస్తే రూ. 2,200, బాధితుడి ఇంటి వెళ్లి శాంపిల్స్ సేకరిస్తే రూ. 2,800 వసూలు చేయాలని సూచించారు. అధిక చార్జీలు వసూలు చేస్తే వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేయాలని చెప్పారు.

కర్ణాటకలోనూ కంప్లీట్ లాక్‌డౌన్!.. క్లారిటీ ఇచ్చిన సీఎం

బెంగళూరు,మే 7: : గత కొద్ది రోజులుగా కర్ణాటకలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో నైట్ కర్ఫ్యూ అమలువుతోంది. మహమ్మారి కట్టడికి కఠిన లాక్‌డౌన్ విధించాలని నిపుణులు ప్రభుత్వానికి సూచిస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీఎస్ యెడియూరప్ప శుక్రవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పాజిటివ్ కేసులు పెరుగుతున్నందున కర్ణాటకలో పూర్తిస్థాయి లాక్‌డౌన్ విధించాల్సి ఉంటుందన్నారు. రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. 'ప్రజలు నియమాలు పాటించడం లేదు. కర్ణాటకలో పూర్తిస్థాయి లాక్‌డౌన్‌కు వెళ్లడం అనివార్యం కావొచ్చు. వేం రెండు రోజుల్లో నిర్ణయిస్తాం' అని పేర్కొన్నారు.

దిలా ఉండగా.. మహారాష్ట్ర తర్వాత కర్ణాటకలోనే రోజువారీ కొవిడ్ కేసులు అత్యధికంగా నమోదవుతూ వస్తున్నాయి. గత 24 గంటల్లో కర్ణాటకలో 49,058 కరోనా కేసులు నమోదయ్యాయి. బుధవారం 50వేల మార్క్‌ను దాటాయి. కేసుల పెరుగుదల నేపథ్యంలో ఆక్సిజన్ డిమాండ్ సైతం పెరిగింది. వైరస్‌కు అడ్డుకట్ట వేసేందుకు కఠిన ఆంక్షలు అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అయితే, కొవిడ్ రోగులను సహాయం కోసం తన నివాసం వద్దకు తీసుకురావొద్దని సూచించారు. గురువారం పలువురు కొవిడ్ రోగులను సీఎం ఆఫీసు వద్దకు తీసుకువచ్చి ఆసుపత్రిలో బెడ్ సౌకర్యం కల్పించాలని కోరారు.

అవనిగడ్డలో కోవిడ్ రోగుల దారుణ దృశ్యాలు

అమరావతి, మే 7: కృష్ణా జిల్లా అవనిగడ్డలో అధికారుల నిర్లక్ష్యం కోవిడ్ రోగుల పాలిట శాపంగా మారుతోంది. అవనిగడ్డలో 50 బెడ్ల సామర్థ్యంతో కోవిడ్ సెంటర్‌ను మూడు రోజుల క్రితం కలెక్టర్ ప్రారంభించారు. కానీ 12 బెడ్లకు మాత్రమే రోగులను తీసుకున్నారు. మిగతా 38 బెడ్లు ఖాళీగానే ఉన్నాయి. కానీ పాజిటివ్ ఉన్న రోగుల ఆక్సిజన్ లెవల్స్ 70 శాతానికి పడిపోయినా కోవిడ్ కేర్ సెంటర్‌లోని బెడ్లను రోగులకు ఇవ్వడం లేదు. దీంతో కోవిడ్ రోగులు టెంపోలో పరదాలు కట్టుకుని పడిగాపులు కాస్తున్నారు. రహదారు లపై పడిగా పులు కాస్తున్న రోగులను పోలీసులు తరిమి కొడుతున్నారు.మరోవైపు అవనిగడ్డ కోవిడ్ సెంటర్ కు మూడు రోజుల క్రితం 50 ఆక్సిజన్ సిలిండర్లను ఉచితంగాప్రముఖ క్యాన్సర్ వైద్యుడు సింహాద్రి చంద్రశేఖర్ విరాళంగా ఇచ్చారు. కానీ అత్యవసర సమయం లోనూ వాటని అధికారులు ఉపయోగి ంచడంలేదు. దీంతో దాత ఆశయం నెరవేరడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగులు చచ్చిపో తున్నా అధికారులు పట్టించుకోరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి 50 బెడ్లను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

సంగం డెయిరీ కేసులో ఏపీ ప్రభుత్వానికి చుక్కెదురు

అమరావతి, మే 7: సంగం డెయిరీ కేసులో ఏపీ ప్రభాత్వానికి షాక్ తగిలింది. సంగం డెయిరీ పరిశ్రమను తమ అధీనంలోకి తీసుకోవాలన్న ప్రభుత్వ ఆలోచనపై హైకోర్టు నీళ్లు చల్లింది. సంగం డెయిరీని తమ అధీనంలోకి తీసుకు వస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఈ జీవోపై సవాల్ చేస్తూ హైకోర్టులో సంగం డెయిరీ డైరెక్టర్లు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన కోర్టు.. ప్రభుత్వ జీవోను కొట్టివేసింది. అంతేకాదు సంగం డెయిరీ ఆస్తులు అమ్మాలన్నా, కొనాలన్నా కోర్టు అనుమతి తప్పనిసరి చేసింది. ప్రస్తుతం ఉన్న డైరెక్టర్లే కొనసాగవచ్చని స్పష్టం చేసింది.

కాగా సంగం డెయిరీలో అక్రమాలు జరిగాయని ఏపీ ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రతో పాటు ఎండీ గోపాలకృష్ణన్‌ను అరెస్ట్ చేశారు. కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. వీరిద్దరికి కారోనా పాజిటివ్ నిర్ధారణ కావడంతో చికిత్స పొందుతున్నారు. దీంతో విచారణ కష్టమవుతోందని హైకోర్టుకు సీబీఐ అధికారులు తెలిపారు.

కొవిడ్ టీకా మూడో దశపై అప్‌డేట్

హైదరాబాద్ , మే 7: కోవిన్ పోర్టల్ ద్వారా కొవిడ్ టీకా కోసం దరఖాస్తు చేసుకున్న కొంతమంది పౌరులు.. వాస్తవానికి షెడ్యూల్ చేసిన తేదీన టీకా కేంద్రానికి వెళ్ళలేదు. కానీ వారికి టీకా మోతాదు ఇవ్వబడిందని ఎస్ఎంస్ ద్వారా సందేశం వచ్చింది. దీనిపై పరిశీలన చేసిన తరువాత, వ్యాక్సినేటర్ పౌరుడిని టీకాలు వేసినట్లు తప్పుగా గుర్తించినందున ఇది ఎక్కువగా సంభవించినట్లు కనుగొనబడింది. ఉదాహరణకు టీకా డేటా ఎంట్రీ లోపం.

అటువంటి లోపాలను తగ్గించడానికి మరియు పౌరులకు వచ్చే అసౌకర్యాన్ని నివారించేందుకు కోవిన్ వ్యవస్థ 2021 మే 8 నుండి కోవిన్ అప్లికేషన్‌లో "4 అంకెల భద్రతా కోడ్"ను ఆప్షన్‌ను ప్రవేశపెడుతోంది. ఈ విధానంలో అర్హత కలిగిన లబ్ధిదారునికి టీకా మోతాదు ఇచ్చే ముందు, వెరిఫైయర్ / వ్యాక్సినేటర్ అతని / ఆమె 4 అంకెల కోడ్ గురించి లబ్ధిదారుని అడుగుతుంది మరియు టీకా స్థితిని సరిగ్గా రికార్డ్ చేయడానికి కోవిన్ వ్యవస్థలో అదే నమోదు చేస్తుంది.

టీకా స్లాట్ కోసం ఆన్‌లైన్ బుకింగ్ చేసిన పౌరులకు మాత్రమే ఈ క్రొత్త ఫీచర్ వర్తిస్తుంది. "4-అంకెల భద్రతా కోడ్" అపాయింట్‌మెంట్ రసీదు స్లిప్‌లో ముద్రించబడుతుంది మరియు వ్యాక్సినేటర్‌కు తెలియదు. అపాయింట్‌మెంట్ విజయవంతంగా బుక్ చేసిన తర్వాత లబ్ధిదారునికి పంపిన నిర్ధారణ ఎస్ఎంఎస్‌లో కూడా నాలుగు అంకెల కోడ్ పంపబడుతుంది. అపాయింట్‌మెంట్ రసీదు స్లిప్‌ను కూడా సేవ్ చేసి మొబైల్‌లో చూడవచ్చు.

ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ బుక్ చేసుకున్న అటువంటి పౌరులకు, పౌరుడి టీకా స్థితికి సంబంధించిన డేటా ఎంట్రీలు సరిగ్గా నమోదు చేయబడతాయని మరియు ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ బుక్ చేసుకునేవారికి మరియు వారు అపాయింట్‌మెంట్ బుక్ చేసుకున్న కేంద్రంలో సేవలను పొందేవారికి మాత్రమే ఇది నిర్ధారిస్తుంది. టీకా కవరేజీని సులభతరం చేయడానికి అందుబాటులోకి తెచ్చిన కోవిన్‌లో లోపాల నివారణకు ఈ విధానం ఉపయోగపడుతుంది.

పౌరులకు సూచన -

-పౌరులు తమ అపాయింట్‌మెంట్ స్లిప్ మరియు / లేదా రిజిస్టర్డ్ మొబైల్ ఫోన్‌ను అపాయింట్‌మెంట్ కన్ఫర్మేషన్ ఎస్ఎంఎస్‌తో తీసుకెళ్లాలి. తద్వారా టీకా రికార్డింగ్ ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి 4-అంకెల భద్రతా కోడ్‌ను అందించవచ్చు.

టీకా మోతాదు ఇవ్వడానికి ముందు భద్రతా కోడ్‌ను వెరిఫైయర్ / వ్యాక్సినేటర్‌కు అందించాలి. టీకా మోతాదు అందించిన తర్వాత డిజిటల్ సర్టిఫికేట్ జారీ అవుతుంది కాబట్టి..ఇది చాలా ముఖ్యం.

- సెక్యూరిటీ కోడ్‌తో టీకా రికార్డు నవీకరించబడిన తర్వాతే డిజిటల్ సర్టిఫికేట్ ఉత్పత్తి అవుతుంది కాబట్టి పౌరుడు తప్పనిసరిగా టీకాలకు భద్రతా కోడ్‌ను అందించాలి.

-ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన తర్వాత పౌరుడు నిర్ధారణ ఎస్ఎంస్ పొందాలి. టీకా ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని మరియు డిజిటల్ సర్టిఫికేట్ ఉత్పత్తి చేయబడిందని నిర్ధారణ ఎస్ఎంఎస్ సూచిస్తుంది. ఎవరికైనా నిర్ధారణ ఎస్ఎంఎస్ రాకపోతే వ్యాక్సినేటర్ లేదా వ్యాక్సిన్ కేంద్ర ఇన్‌ఛార్జిను సంప్రదించాలి.

కరోనా నుంచి ప్రజలను కాపాడటంలో మోదీ సర్కార్ విఫలం : సోనియా గాంధీ

న్యూఢిల్లీ, మే 7: ప్రజల పట్ల సానుభూతి లేని పాలకులతో దేశం విలవిలలాడుతోందని కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ శుక్రవారం మోదీ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ విరుచుకుపడుతుండగా ప్రజలను కాపాడటంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రజల పట్ల ప్రస్తుత దేశ రాజకీయ నాయకత్వానికి సానుభూతి కొరవడటంతోనే ఈ దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

కొవిడ్-19 సంక్షోభాన్ని అధిగమించేందుకు సమర్థ, ముందుచూపుతో కూడిన నాయకత్వం అవసరమని అన్నారు. అసమర్థ సర్కార్ నాయకత్వంలో దేశం మునిగిపోతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కొవిడ్-19 పరిస్థితిపై చర్చించేందుకు సత్వరమే అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కరోనా మహమ్మారిపై రాజకీయాలకు అతీతంగా మనమంతా ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని సోనియా పిలుపు ఇచ్చారు.

తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీ ప్రభుత్వం ఆంక్షలు..

హైదరాబాద్ , మే 7: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ఢిల్లీకి వచ్చే ప్రయాణికులకు 14 రోజుల క్వారంటైన్ తప్పనిసరి చేస్తూ కేజ్రీవాల్ సర్కారు నిర్ణయం తీసుకుంది. విస్తృతంగా వ్యాపించే లక్షణ

కరోనాపై ఢిల్లీ సీఎం కేజ్రివాల్ ఉన్నతస్థాయి సమీక్ష

న్యూఢిల్లీ, మే 7: దేశ రాజధాని ఢిల్లీలో కరోనా పాజిటివ్ బాధితుల సంఖ్య పెరిగిపోయింది. అంతేగాక రోజూ 10 వేలకు తగ్గకుండా కొత్త కేసులు నమోదవుతున్నాయి. గత మూడు వారాలుగా అక్కడ లాక్‌డౌన్ కొనసాగుతున్నా పరిస్థితి అలాగే ఉన్నది. ఈ నేపథ్యంలో సీఎం కేజ్రివాల్ ఢిల్లీలో కరోనా పరిస్థితిపై ఇవాళ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఢిల్లీలో కరోనా విస్తృతి, ఆ మహమ్మారి కట్టడి కోసం ఇంకా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశానికి ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యేందర్ జైన్ కూడా హాజరుకానున్నారు.

కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 7: కరోనా వైరస్ కారణంగా అల్లాడుతున్న దేశ రాజధాని ఢిల్లీకి ప్రతి రోజు 700 మెట్రిక్ టన్నుల మెడికల్ ఆక్సిజన్ ను అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలో ఊహించని విధంగా కరోనా కేసులు పెరుగుతున్నాయని, పెద్ద ఎత్తున మరణాలు సంభవిస్తున్నాయని.. ఈ సమస్యను ఎదుర్కోవడానికి తాము తదుపరి ఆదేశాలను ఇచ్చేంత వరకు ఆక్సిజన్ సరఫరాను కొనసాగించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

ప్రతిరోజు 700 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ అనే విషయాన్ని తాము స్పష్టంగా చెపుతున్నామని, తాము కఠిన చర్యలు తీసుకునే పరిస్థితిని రానివ్వొద్దని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ప్రతి రాష్ట్రానికి సరఫరా అవుతున్న ఆక్సిజన్‌పై ఎక్స్ పర్ట్ ప్యానల్ ఆడిట్ నిర్వహించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఎంతో మంది జీవితాలను కాపాడటమే తమ ప్రధాన కర్తవ్యమని పేర్కొంది.

సిద్దిపేట మున్సిపల్ చైర్మన్‌గా కడవేర్గు మంజుల

సిద్దిపేట, మే 7: : సిద్దిపేట మున్సిపల్ చైర్మన్‌గా కడవేర్గు మంజుల, వైస్ చైర్మన్‌గా జంగిటి కనకరాజు పేరును టీఆర్ఎస్ అధిష్టానం ఖరారు చేసింది. నూతన కార్పొరేటర్ల సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థుల పేర్లను మంత్రి హరీష్ రావు, ఎన్నిక పరిశీలకులు రవీందర్ సింగ్, ఒంటెరు ప్రతాప్ రెడ్డి కలిసి ప్రకటించారు.

సిద్దిపేట మున్సిపాలిటీలో మొత్తం 43 వార్డులకు గానూ టీఆర్ఎస్ 36, బీజేపీ 1, ఇతరులు 6 స్థానాల్లో గెలుపొందారు. టీఆర్ఎస్ రెబల్స్ అందరూ మంత్రి హరీష్ రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు.

స్పుత్నిక్ వీ వ్యాక్సిన్ ఏకే 47తో సమానం: పుతిన్

హైదరాబాద్ , మే 7: కరోనాను కట్టడి చేయడానికి రష్యా ప్రభుత్వం స్పుత్నిక్ వీ వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ వ్యాక్సిన్ ఒక డోస్ వేసుకుంటే సరిపోతుంది. ఈ నేపథ్యంలో ఈ వ్యాక్సిన్‌పై ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు అధ్యక్షుడు పుతిన్, ఆయన కూతురు స్వయంగా వ్యాక్సిన్ తీసుకున్నారు. మొదట వారు తీసుకున్నాకే ఇతరులకు వ్యాక్సిన్ ఇచ్చారు.

కాగా స్పుత్నిక్ వీ వ్యాక్సిన్‌పై రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పందించారు. రష్యాలో తయారైన మందులేవైనా ప్రతిభావంతంగా పనిచేస్తాయన్న పేరుంది. ఇప్పటికి అదీ కొనసాగుతుంది. అందుకు స్పుత్నిక్ వి వ్యాక్సిన్ మంచి ఉదాహరణ అని, ఎన్నో విమర్శలు వచ్చినా కరోనాపై పోరులో అత్యంత నమ్మదగిన వ్యాక్సిన్ గా పేరు తెచ్చుకుందని వ్యాఖ్యానించారు. కరోనాపై పోరులో స్పుత్నిక్ వీ ఇప్పుడొక ఏకే 47లా ఉందని పుతిన్ స్పష్టం చేశారు.

ప్రాణ వాయువు లేక గాల్లో కలుసున్న రోగుల ప్రాణాలు : మోదీకి దీదీ లేఖ

కోల్ కతా,మే 7: : కొవిడ్-19 చికిత్సలో ఉపయోగించే మెడికల్ ఆక్సిజన్ సరఫరాలను పెంచాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్ర మోదీకి శుక్రవారం లేఖ రాశారు. బెంగాల్ లో ఉత్పత్తయ్యే ఆక్సిజన్ నుంచి ఇతర రాష్ట్రాల కోటాను కేంద్రం పెంచిందని తమ రాష్ట్రంలో ఆక్సిజన్ అవసరం అధిక మోతాదులో ఉన్నా తమకు కేటాయింపులు తక్కువగా ఉన్నాయని దీదీ ఆందోళన వ్యక్తం చేశారు.

బెంగాల్ లో రోజూ ఆక్సిజన్ వినిమయం 470 మెట్రిక్ టన్నులకు పెరిగిందని, రాబోయే రోజుల్లో ఇది 550 మెట్రిక్ టన్నులకు పెరగనుందని పేర్కొన్నారు. బెంగాల్ కు సత్వరమే రోజుకు 550 మెట్రిక్ టన్నుల మెడికల్ ఆక్సిజన్ సరఫరా చేయాలని అధికారులను ప్రధాని ఆదేశించాలని కోరారు. ఆక్సిజన్ సరఫరాలు ఏ కొద్దిగా తగ్గినా బెంగాల్ లో కరోనా రోగుల ప్రాణాలు కాపాడలేమని దీదీ ఆవేదన వ్యక్తం చేశారు.

కరోనా బాధితులకు డ్రైఫ్రూట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

వనపర్తి, మే 7 : కరోనా బాధితులకు జిల్లాలోని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి డ్రైఫ్రూట్స్ పంపిణీ చేశారు. మదనాపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కరోనా బారిన పడిన వారికి స్థానిక నేతల చేతుల మీదుగా డ్రైఫ్రూట్స్ అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయితే ఆందోళ చెందాల్సిన అవసరం లేదన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కొవిడ్ జాగ్రత్తలు పాటించాలన్నారు.

వచ్చే రెండు వారాలే కీలకం..

మే 20 దాకా సెకండ్‌వేవ్ తీవ్రం
తెలంగాణ పరిస్థితిపై కాన్పూర్ ఐఐటీ అంచనా
జూన్ నుండి కేసులు తగ్గుముఖం
జూన్ 21 నాటికి స్థిరత్వం
కేసులు తగ్గినా జాగ్రత్తగా ఉండాల్సిందే

హైదరాబాద్, : కరోనా సెకండ్‌వేవ్ దేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కేసుల తీవ్రత పెరుగుతూ.. ఆస్పత్రుల్లోనూ సౌకర్యాలు దొర కని దుస్థితి ఏర్పడింది. కరోనా కేసుల తీవ్రత ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ఉండడంతో ఏ రాష్ట్రంలో కేసుల తీవ్రత ఎప్పుడు తగ్గుముఖం పడుతుందనే అంశం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో తెలంగాణలో కరోనా కేసులు ఎప్పటి నుంచి తగ్గుముఖం పడుతాయనే అంశంపై కాన్పూర్ ఐఐటీ అంచనాకు వచ్చింది. మే 20వరకు సెకండ్ వేవ్ తెలంగాణలో తీవ్రం గా ఉంటుందని వారు అంచనా వేశారు. జూన్ నుంచి తెలంగాణలో కరోనా కేసులు తగ్గుతా యని ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ మనీంద్రా అగర్వాల్ తెలిపారు. కరోనా కేసుల విషయంలో కంప్యూటేషనల్ మోడల్ ద్వారా వివరించిన ఆయన మే 20 నుంచి తెలంగాణలో కేసుల లోడ్ అనేది తగ్గుతూవస్తుందని తెలిపారు. కేసులు తగ్గి జూన్ 21 నాటికి స్థిరత్వం వస్తుందని అన్నారు. జూన్ 21 నుంచి కరోనా కేసులు తగ్గవచ్చని తెలిపారు. కరోనా కేసులు తగ్గినా.. ప్రజలంతా కరోనా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మాస్క్ తప్పనిసరిగా ధరించడం, భౌతికదూరం పాటించడం, అత్యవసరమైతే తప్ప బయటకురాకపోవడం కఠినంగా పాటించాలన్నారు.

బెడ్లు ఫుల్

తెలంగాణలో ఆస్పత్రులన్నీ నిండిపోయాయి. వైద్యం అవసరం అయిన వారికి బెడ్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రుల్లో చికిత్స అవసరం లేని కొందరు కరోనా పేషంట్లు కూడా ఆసుపత్రుల్లో చేరడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. ఖచ్చితంగా అవసరమున్నవారికే.. బెడ్ ఇవ్వాలని వైద్య ఆరోగ్యశాఖ సూచించినా, ఆర్థిక స్థోమత ఉన్నవారికే.. లక్షల బిల్లులు చెల్లించగలిగేవారికి బెడ్లు దక్కుతున్నాయి. మే 20 వరకు సెకండ్ వేవ్ తీవ్రంగా ఉంటుందని కాన్పూర్ ఐఐటీ అంచనా వేయగా, కట్టడి చేయకుంటే.. పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుందని, ఇప్పటికే ప్రతిరోజూ వినిపిస్తున్న మరణవార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. కఠినంగా కట్టడి చేయాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించాలంటున్నారు. ప్రస్తుతం తెలంగాణలో నైట్ కర్ఫ్యూ అమలవుతుండగా, 8వ తేదీ ఉదయం వరకు ఇది కొనసాగనుంది.

టీ ఆర్ఎస్ లో చేరిన స్వతంత్ర అభ్యర్థులు

సిద్దిపేట,మే 7: మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులు(టీఆర్ఎస్ రెబల్స్) మంత్రి హరీష్ రావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. 36, 42వ వార్డుల నుంచి గెలుపొందిన ఉదర జయ, కాటం శోభరఘురాంకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు మంత్రి హరీష్ రావు. ఈ సందర్భంగా వారిద్దరికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ 36 స్థానాల్లో గెలుపొందింది. స్వతంత్రులుగా పోటీ చేసి గెలుపొందిన ఐదుగురిలో టీఆర్ఎస్ రెబల్స్ ఉన్నారు. ఐదుగురిలో ముగ్గురు ఇప్పటికే టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిలో 20వ వార్డు స్వతంత్ర (టీఆర్ఎస్ రెబల్) అభ్యర్థి రియాజ్, 35వ వార్డు స్వతంత్ర (టీఆర్ఎస్ రెబల్) అభ్యర్థి భూంపల్లి శ్రీలత శ్రీహరి, 43వ వార్డు స్వతంత్ర (టీఆర్ఎస్ రెబల్) అభ్యర్థి పయ్యావుల పూర్ణిమా ఎల్లయ్య యాదవ్ టీఆర్ఎస్‌లో చేరారు. కాగా, మిగిలిన ఇద్దరు నేడు టి ఆర్ ఎస్ లో చేరారు..

గోవా విమానాశ్రయం నుంచి కొనసాగుతున్న వైద్య అత్యవసరాల నిరాటంక బట్వాడా

న్యూఢిల్లీ, మే 7: అత్యవసర వైద్య పరికరాలు, మందులను నిరాటకంగా బట్వాడాను సుగమం చేస్తూ కోవిడ్-19పై పోరాటంలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, గోవా అంతర్జాతీయ విమానాశ్రయం, ఆయా సంస్థల ఫ్రంట్‌లైన్ కరోనా యోధులు చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

కోవిడ్-19పై భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వడానికి జాతి వ్యాప్త లాక్‌డౌన్ నడుమ మొత్తం దేశంలోని అత్యంత మారుమూల ప్రాంతాలకు అత్యవసర వైద్య కార్గో (సరుకు)ను రవాణా చేసేందుకు ఉద్దేశించిన 8 లైఫ్ లైన్ ఉడాన్ విమానాలకు గోవా విమానాశ్రయం తన సేవలను అందించింది. దేశంలోకి వచ్చిన 2.15 మెట్రిక్ టన్నుల, 3.96 మెట్రిక్ టన్నుల బయిటకు వెళ్ళే సరుకు మొత్తాన్ని నిర్వహించింది. జనవరి, ఫిబ్రవరి 2021 నెలల్లో గోవా రాష్ట్రానికి వచ్చిన మూడు లాట్లు, పొరుగు రాష్ట్రమైన కర్ణాటకకు వచ్చిన ఒక లాట్‌లను గోవా విమానాశ్రయం నిర్వహించింది.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా ముందెన్నడూ లేనివిధంగా ఏర్పడిన పరిస్థితిని పరిష్కరించేందుకు గోవా అంతర్జాతీయ విమానాశ్రయం తన మిషన్‌ను బలోపేతం చేయడం ద్వారా అత్యవసర వైద్య అవసరాలైన కోవిడ్ వాక్సిన్లు, ఫాబిఫ్లూ మందులు, కోవిడ్-19 టెస్టింగ్ కిట్లు, ఇతర అత్యవసరాలను నిరాటకంగా సరఫరా చేస్తూ, తన కార్యక్రమాన్ని ఆపలేదు. మహమ్మారి రెండవ దశలో గోవా రాష్ట్రానికి కోవిడ్ వాక్సిన్ రావడానికి గోవా విమానాశ్రయం సౌలభ్యాన్ని కల్పించింది. ఇది రాష్ట్రంలోకి వచ్చే సరుకును అందుకోవడంలో భాగంగా చేసి, పంపిన సరుకు వేగవంతంగా బయిటకు పంపి, సాధ్యమైనంత తక్కువ సమయంలో అది ఆరోగ్య అధికారులకు అప్పగించింది.

చెన్నై నుంచి 13 బాక్సుల కోవిడ్ వాక్సిన్ (కోవిషీల్డ్)ను 18.04.2021న అందుకున్నారు.

ముంబై నుంచి 9 బాక్స్‌ల కోవిడ్ వాక్సిన్ (కోవిషీల్డ్)ను 30.04.2021న అందుకున్నారు.

ఢిల్లీ నుంచి 122 కెజీల కోవిడ్-19 టెస్టింగ్ కిట్లను 23.04.2021న అందుకున్నారు.

రాష్ట్రంలోకి వచ్చే సరుకుకు అదనంగా, గ్లెన్ మార్క్ ఉత్పత్తి అయిన ఫాబిఫ్లూ మందులను బయిటకు వెళ్ళే సరుకుకు సౌలభ్యం కల్పించడంలో గోవా విమానాశ్రయం కీలక పాత్ర పోషించింది. బయిటకు వెళ్ళే కార్గో అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా, లక్నో, జైపూర్, హైదరాబాద్, ఇందోర్, నాగ్‌పూర్ సహా దేశంలోని పలు ప్రాంతాలకు సరఫరా చేయడంలో పాత్ర పోషించింది. బయిటకు వెళ్ళే సరుకులో భాగంగా మొత్తం 31,955 కిలోల ఫాబిఫ్లూ మందులు గోవా విమానాశ్రయం నుంచి రవాణా అయ్యాయి. ఒకమాదిరి నుంచి తేలికపాటి కోవిడ్ లక్షణాలు కలిగిన రోగుల చికిత్స కోసం ఫాబిఫ్లూ ఉపయోగిస్తారు. అతి చిన్న రాష్ట్రమైనప్పటికీ గోవా కోవిడ్-19పై పోరాటంలో ముందు వరుసలో నిలిచి ప్రముఖ పాత్ర పోషిస్తోంది, గోవా అంతర్జాతీయ విమానాశ్రయం 24లీ7 అందుకు ద్వారంగా పనిచేస్తోంది.

అదనంగా, ఎఎఐ ఉద్యోగులు, ఎయిర్ లైన్స్, ఏజెన్సీలు, విమానాశ్రయంలో పని చేస్తున్న ఫ్రంట్‌లైన్ సిబ్బంది, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు గోవా ప్రభుత్వ భాగస్వామ్యం, మద్దతుతో కోవిడ్ వాక్సినేషన్ శిబిరాన్ని నిర్వహించేందుకు గోవా విమానాశ్రయం కృషి చేస్తోంది.

స్వీయ జాగ్రత్తలే శ్రీరామ రక్ష..

హైదరాబాద్ , మే 7: కరోనా రెండవ దశ వైద్య నిపుణుల అంచనాలకు అతీతంగా విస్తరిస్తూ కేసుల సంఖ్య, మరణాల సంఖ్య పెరుగుతుండటంతో వచ్చే మూడు నాలుగు వారాలు ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలనీ, సమూహాల్లో చేరకుండా ఇంటివద్దనే ఉంటూ కరోనాపై యుద్ధంలో విజయం సాధించేందుకు ప్రభుత్వానికి సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. కరోనా రెండవ దశలో మరణాల సంఖ్య ఎక్కువగానే ఉంది. నిన్న మొన్నటి వరకూ మన మధ్యనే ఉన్న వారు కరోనా కారణంగా ప్రాణాలను విడవడం బాధా కరమే. కరోనాని నియంత్రించేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వా లు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అయినప్పటికీ, ఆస్పత్రులన్నీ రోగులతో కిటకిట లాడుతున్నాయి.అయితే,విరోచనాలు. వాసన, రుచి కోల్పోవడం వంటి లక్షణాలున్నవారు మాత్రమే టెస్టింగ్‌కి రావాలని తెలంగాణ వైద్య శాఖ డైరక్టర్ సూచించా రు. అవసరం ఉన్నవారూ, లేనివారూ అంతా ఒకే సారి వచ్చి ఆస్పత్రులను రద్దీ చేయడంతో సిబ్బంది ఇబ్బందికి గురవుతున్నారు. కోవిడ్ వ్యాక్సిన్ ఒక డోస్ వేయించుకున్న వారివల్ల ఇతరులకు ఇబ్బందులేవీ ఉండవని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

పండుగలు, పెళ్ళిళ్ళ సీజన్‌లలో జనం జాగ్రత్తలను మరింత ఎక్కువగా పాటించాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా కరోనా వైద్యం తీసుకుంటున్న వారు ఎక్కడికీ కదలకుండా ఉండటమే మంచిదనీ, ఒకవేళ బయటకు వెళ్ళాల్సి వచ్చినా తమ మొబైల్ ఫోన్‌లు స్విచ్ ఆన్ చేసి ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు.కర్నాటకలోమూడు వేల మంది కరోనా సోకిన వారి జాడ తెలియకపోవడంతో వారి బంధుమిత్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోవిడ్ వ్యాప్తి వేళ రోగ లక్షణాలను బహిర్గతం చేసుకోవాలి. వ్యక్తిగతమై నవే అయినా, ఎవరో విని నవ్వుకుంటారనో, ఎగతాళి చేస్తారనో నావెూషీ పడరాదు.చిన్న పామునైనా పెద్ద కర్రతోకొట్టాలన్న సామెత చందంగా రోగ లక్షణాలు కనిపించగానే వైద్యు లను సంప్రదించాలి. టెస్టింగ్, ట్రేసింగ్, ట్రీట్ మెంట్ ద్వారానే కరోనా నయమవుతుందని వైద్యనిపుణులు పదే పదే హెచ్చరిస్తున్నారు. టెస్టింగ్‌కి వెళ్ళిన వారు భౌతిక దూరాన్ని పాటించాలి. దగ్గుతున్నవారు మన పక్కనే కూర్చుంటే అక్కడి నుంచి వెళ్ళిపోవాలి. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయడం కరోనా వేళలోనే కాదు, మామూలు వేళల్లో కూడా వాంఛనీయం కాదు. పదిమందికి ఇబ్బంది కలిగించే రీతిలో వ్యవహరించరాదన్న వైద్యుల సూచనలను పాటించాలి. ఈ జాగ్రత్తల గురించిమార్గదర్శకాల రూపంలో వైద్య శాఖ ఎప్పటికప్పుడు ప్రకటనలు విడుదల చేస్తూనే ఉంది.కానీ, మనలో ఉన్న నిర్లిప్తతా భావం కారణంగా రోగాలను కోరి తెచ్చుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో కేసులసంఖ్య పెరగడంతో కొత్తగా 60 కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర మంత్రి తెలిపారు. అలాగే, తెలంగాణలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో 50 వేల పడకలను కేటాయించామని అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పరిస్థితి తీవ్రతకు తగినట్లుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇంకా అసంతృప్తి వెల్లడి అవుతూనే ఉంది. కరోనా రెండవ దశను ఒక జాతీయ విపత్తుగా పరిగణించి ప్రతిఒక్కరూ ప్రభుత్వాలకు తమ వంతుసాయాన్ని అందించాలి. కరోనా సోక కుండా నియంత్రణ చర్యలను పాటించడమే మనం చేయగల సాయమని ప్రతిఒక్కరూ గుర్తించాలి. కరోనా తొలి దశలో అమెరికా యావత్ ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. అటువంటిది కరోనా వ్యాక్సినేషన్ పూర్తి కావడం వల్ల మాస్క్‌లు లేకుండా జనం నిర్భయం గా తిరగొచ్చని సెంటర్ ఫర్‌డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకటన జారీ చేసింది. ప్రజలు నియంత్రణ పాటించడం వల్లనే కరోనా అదుపులోకివచ్చిందని ఆ కేంద్రం ప్రకటించింది. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే రాత్రి కర్ఫ్యూ అమలులో ఉంది. అయినప్పటికీ కరోనా కేసులు పెరగడంతో పగటి పూట కూడా ఆంక్షలు మరింత కఠినతరం చేయాలని ఆయా రాష్ట్రాలు ఆలోచిస్తున్నాయి. అలాగే, న్యూజిలాండ్ తదితర దేశాల్లో కరోనా అదుపులోకి వచ్చింది. మన దేశంలో కూడా కొన్ని ప్రాంతాల్లో స్వీయ నియంత్రణ వల్ల కరోనాను జయించాయి. కనుక కరోనాను శాశ్వతంగా పారద్రోలాలన్న వజ్ర సంకల్పంతో ప్రతిఒక్కరూ కృషి చేస్తే మన దేశంలో కూడా అసాధ్యమేదీ లేదు.

రాజధాని, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ సహా 28 రైళ్లు రద్దు

న్యూఢిల్లీ, మే 7: దేశంలో కరోనా విలయ తాండవం చేస్తున్నది. వైరస్ కట్టడికి పలు రాష్ట్రాలు లాక్‌డౌన్ విధించగా.. మరికొన్ని చోట్ల నైట్ కర్ఫ్యూ, లాక్‌డౌన్ తరహా ఆంక్షలు అమలువుతున్నాయి. అలాగే ప్రయాణికులకు ఆర్‌టీపీసీఆర్ నెగెటివ్ పరీక్ష సర్టిఫికెట్ చూపాలని చెబుతున్నాయి. దీంతో ఈ ప్రభావం రైల్వేలపై తీవ్రంగా పడుతోంది. ఫలితంగా ఆక్యుపెన్సీ లేకపోవడంతో ఇప్పటికే పెద్ద ఎత్తున సర్వీసులను రైల్వేశాఖ రద్దు చేసింది. తాజాగా దురంతో, రాజధాని, శతాబ్ది, వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సహా పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. సంబంధిత రైళ్లు ఈ నెల 9 నుంచి అందుబాటులో ఉండవని.. ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు పెరుగుతూనే ఉన్నందున తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు రైళ్లు నడవవని నార్త్ రైల్వేశాఖ తెలిపింది. విషయాన్ని ప్రయాణికులు గమనించాలని సూచించింది.

ప్రజల ప్రాణాలు కాపాడండి: నారా లోకేష్

అమరావతి, మే 7: రాష్ట్రాలోని ప్రభుత్వాస్పత్రిలో పరిస్థితి హృదయ విదారకంగా మారిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో దయనీయ దృశ్యాలు ఉన్నాయని తెలపారు. కరోనా మృతదేహాలు, ఆ పక్కనే కోవిడ్ పేషెంట్లు, వారిని తీసుకొచ్చిన బంధువులు..హృదయవిదారకంగా ఉంది. వరండాలోనే శవాలు, నేలపైనే పేషెంట్లు..ఎవరు బతికున్నారో, ఎవరు చనిపోయారో తెలియని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రాజధానులు తరువాత కట్టొచ్చుగానీ.. ఒకే బెడ్ పైనున్న ముగ్గురికి 3 బెడ్లు కేటాయించి ప్రాణాలు కాపాడాలన్నారు. ప్రతిపక్ష నేతల్ని అక్రమ అరెస్టులు చేయించడంపై చేస్తోన్న సమీక్షలు.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజల ప్రాణాలు కాపాడటంపై దృష్టి పెట్టాలని నారా లోకేష్ సూచించారు. వ్యాక్సిన్ కొనడానికి డబ్బుల్లేవని చేతులెత్తేసి.. టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాక్సిన్ తెప్పించాలంటూ సజ్జల వాగుతున్నారని పేర్కొన్నారు. జగన్ ఏపీకి ముఖ్యమంత్రి అంటే వైసీపీ వాళ్లే నమ్మలేకపోతున్నారని నారా లోకేష్ విమర్శించారు.

కరోనా కట్టడిలో అందరూ భాగస్వాములు కావాలి..!!

-జిల్లా కలెక్టర్ హనుమంతరావు

-కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి
-కరోనా చికిత్సకు ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయి.
-ఎలాంటి భయాలు, సందేహాలు వద్దు.
-కోవిడ్ లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి ఓ పి విభాగంలో సంప్రదించాలి.
-కోవిడ్ వైద్య సలహాల కోసం కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవాలి.
-జన సమర్థం, రద్దీ గల ప్రాంతాలకు , పెళ్లిళ్లు ఇతర ఫంక్షన్లకు దూరంగా ఉండాలి.

సంగారెడ్డి, మే 8 (నేటినిజం ప్రతినిధి) కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. దేశవ్యాప్తంగా రోజురోజుకు కరోనా ఉధృతి కొనసాగుతున్నందున , కరోనా కట్టడికి జిల్లా ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అవగాహన లోపంతో నిర్లక్ష్యంతో ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని ,కోవిడ్ కట్టడికి అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని పి హెచ్ సి/సి హెచ్ సి/సబ్ సెంటర్/ఏరియా ఆస్పత్రి/కేంద్ర ఆసుపత్రిలో గల కోవిడ్ అవుట్ పేషెంట్స్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఓ.పి. లో డాక్టర్లు పరీక్షించి కోవిడ్ మెడికల్ కిట్లు అందిస్తారాన్నారు. అట్టి మెడికల్ కిట్ లో మందులు ఏ విధంగా వాడాలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటుందన్నారు. హోమ్ ఐసోలేషన్ లో ఉండి అట్టి మందులను వాడటంతో పాటు బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. మానసికంగా ప్రశాంతంగా ఉండాలని, ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దన్నారు. ఇలాంటి సందేహాలు ఉన్న కోవిడ్ కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

4 లేదా5 రోజుల పాటు మందులు వాడినా జ్వరం తగ్గనట్లైతే దగ్గరలోని పీహెచ్ సి లో వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. అత్యవసరమైతేనే ఆసుపత్రిలో చేరాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం పనికి రాదన్నారు. క్రమశిక్షణ, చిన్నపాటి మందులతో కోవిడ్ బారినుండి బయటపడవచ్చని ఆయన పేర్కొన్నారు.

అదేవిధంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు పురపాలక సంఘాలలో ఇంటింటి జ్వర సర్వే నిర్వహిస్తున్న బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు. కోవిడ్ లక్షణాలున్న వారిని గుర్తించి వెంటనే హోమ్ ఐసోలేషన్ కిట్లను అందించి మందులు ఎలా వాడాలి, ఎలాంటి జాగ్రత్తలు పాటించాలన్న వివరాలను తెలియజేస్తారని ఆమేరకు మందులు వినియోగించాలని తెలిపారు.

జిల్లాలోని ప్రభుత్వాస్పత్రులు అన్నింటిలో కోవిడ్ బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని వసతులు ఉన్నాయన్నారు. జిల్లాలోని కేంద్ర ఆసుపత్రి, ఏరియా ఆస్పత్రులలో కోవిడ్ బెడ్స్,ఐసీ యు బెడ్స్, ఆక్సిజన్ బెడ్స్,వెంటిలేటర్స్,మందులు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఎవరికి వారు సురక్షితంగా ఉండేలా భౌతిక దూరం పాటిస్తూ మాస్క్ ధరిస్తే ఎప్పటికప్పుడు చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. జనసమ్మర్ధం రద్దీగల ప్రాంతాలకు వెళ్లవద్దని, పెళ్లిళ్లు ఇతర ఫంక్షన్లకు దూరంగా ఉంటే శ్రేయస్కరమని సూచించారు.

కరోనా నియంత్రణపై మంత్రి జగదీష్ రెడ్డి సమీక్ష



సూర్యాపేట, మే 7: : కరోనా సెకండ్ వేవ్ నియంత్రణపై సూర్యాపేటలోని కలెక్టర్ కార్యాలయంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కరోనా చికిత్స, నివారణ చర్యలు, మందుల పంపిణీ తదితర అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, అదనపు కలెక్టర్ మోహన్ రావు, డీఎంహెచ్వో కోటాచలం, జడ్పీ వైస్ చైర్మన్ గోవగాని వెంకటనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆదిలాబాద్, మే 7: : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఉన్నతాధికారులు, వైద్య శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం కరోనా నివారణకు అన్ని చర్యలు తీసుకుంటుందని, ప్రజలకు సరైన వైద్యం అందేలా అధికారులు కృషి చేయాలన్నారు.

త్వరగా ఫీవర్ సర్వేలు పూర్తి స్థాయిలో నిర్వహించాలని కొవిడ్ లక్షణాలు ఉన్నవారికి ఉచితంగా మందులు అందించాలన్నారు. ప్రజలు మాస్కులు ధరించడంతో పాటు భౌతిక దూరం పాటించాలి. వారికి అవగాహన కల్పించాలన్నారు. వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో జనం ఎక్కువగా ఉండకుండా చూడాలన్నారు. సమావేశంలో కలెక్టర్ రాహుల్ రాజ్, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం -జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 7 (నేటినిజం ప్రతినిధి):: నిరుపేద ముస్లింకుటుంబాలకు అండగా నిలుస్తున్న సిరిసిల్లముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ సేవలు మరువలేనివని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శుక్రవారంసిరిసిల్ల పట్టణంలోని సాయినగర్లోని ఈద్గా వద్ద పేద ముస్లిం, వితంతుకుటుంబాలకు సిరిసిల్ల ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రంజాన్ కానుకగా 100 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగకు ఇరవై రకాల సరుకులతో పాటు 20కిలోల బియ్యాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిరిసిల్ల ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ వారుపేద ముస్లిం కుటుంబలని గుర్తించి వారికి నెలకు సరిపడా వస్తువులు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. అని చెప్పారు .కరోన మహమ్మారి కారణంగా ఎంతో మంది ఆర్థికంగా కోల్పోయారనిపేదవారికి ఈవిధంగా సాయపడటమే ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు .ఇలాంటికార్యక్రమాలతో పేదలకు సొసైటీ అండగా నిలవటం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ టి.ఆర్.ఎస్ అధ్యక్షులు జిందామ్ చక్రపాని ,మజీద్ కమిటీ అధ్యక్షులు ఎస్.కెయూసఫ్ ,మాజీ అధ్యక్షులు నలీమ్ నయ్యద్ ,జినా బాబా రఫీ,మహబూబ్ పాల్గొన్నారు..

గ్రామాల్లో కొనసాగుతున్న ఆరోగ్య పరీక్షలు...

రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 7 (నేటినిజం ప్రతినిధి):: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో శుక్రవారం చందుర్తి మండలంలో రెండవ రోజు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

చందుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు,అంగన్వాడి ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వీఆర్ఏలు సంయుక్తంగా సర్వే నిర్వహించారు, గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఆరోగ్య పరీక్ష నిర్వహిస్తూ ప్రతి కుటుంబ సభ్యుని ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకొని నమోదు చేస్తున్నారు,

మూడు రోజుల పాటు ఈ సర్వే కొనసాగుతుందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు,

ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. ఇకపై వర్క్ ఫ్రం హోమ్!

హైదరాబాద్ , మే 7: దేశంలో కరోనా వైరస్ తీవ్రస్థాయిలో చెలరేగిపోతోంది. గతేడాదితో పోలిస్తే ఈసారి మహమ్మారి మరింతగా పంజా విసురుతోంది. ప్రతి రోజూ లక్షలాది కేసులు వెలుగుచూస్తుండగా, వేలాదిమంది దాని కబంధ హస్తాల్లో చిక్కుకుని ప్రాణాలు విడుస్తున్నారు. దేశవ్యాప్తం కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా కట్టడిలో భాగంగా వీలు ఉన్న అన్ని శాఖల ఉద్యోగులు పూర్తిగా ఇంటి నుంచి పనిచేసే వెసులుబాటు కల్పించింది. గర్భిణీ స్త్రీలు, వికలాంగ ఉద్యోగులు పూర్తిగా ఇంటి నుంచే పని చేసే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా కంటైన్‌మెంట్ జోన్‌లో నివసించే ఉద్యోగులు, అధికారులు కూడా ఇంటి నుంచే పనిచేసేందుకు అనుమతినిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే అధికారులు, ఉద్యోగులు కోవిడ్ నిబంధనలను తప్పక పాటించాలని సూచించింది. మే 31 వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉంటాయని పేర్కొంది.

ఇప్పటికే కరోనా వైరస్ విజృంభణ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న 50 శాతం మంది ఉద్యోగులు ఇంటి నుంచే బాధ్యతలు నిర్వర్తించేందుకు అనుమతినిచ్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 19న ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని మరింత విస్తరిస్తూ తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలు, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలలో పనిచేసే గ్రూప్ బీ, గ్రూప్ సీ స్థాయి ఉద్యోగులకు వర్తిస్తాయి.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కౌన్సిలర్ సునంద శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 7 (నేటినిజం ప్రతినిధి):: వేములవాడ వేములవాడ మున్సిపల్ 24 వార్డుల్లో శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ నలుగురు లబ్ధిదారులైన మ్యాదారం వినోద,ఎండీ. హుసేన్ , టేకురాల నర్మదా, జయరమరాణిలకు ఆ వార్డు కౌన్సిలర్ ముప్పిడి సునంద శ్రీనివాస్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా మహమ్మారిని కట్టడికి ఏకైక మాస్కులుధరిస్తూ,బౌతికదూరాన్ని పాటిస్తూ ,శానిటైజర్ వాడుతూ స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఆక్సిజన్‌కు కొరత లేదు : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, మే 7: : ఆక్సిజన్‌కు ఎటువంటి కొరత లేదని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. 24 గంటలు నడిచే ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఆక్సిజన్ అందుబాటులో ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. రెమిడెసివర్ గురించి అనవసరంగా ఆందోళనకు గురికావొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కరోనా నివారణకు అదొక్కటే మందు కాదని, అదొక మందు మాత్రామేనన్నారు. కొవిడ్ పై అనుసరించాల్సిన విధి విధానం తో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంటింటా ఫీవర్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కరోనా అనుమానం వచ్చిన వారికి ఐసోలేషన్ కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.

మంచిర్యాలలో కరోనా మరణమృదంగం

హైదరాబాద్ , మే 7: తెలంగాణలో కరోనా విలయతాండం చేస్తోంది. కరోనా మృతుల సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి ఐసోలేషన్? కేంద్రంలో వరుస కరోనా మరణాలు చోటు చేసుకుంటున్నాయి. 42 గంటల వ్యవధిలో 16 మంది కరోనా రోగులు మృతి చెందారు. బుధవారం సాయంత్రం 7 గంటల నుంచి నిన్న సాయంత్రం 7 గంటల వరకు 12 మంది మృతి చెందారు. శుక్రవారం ఉదయం నుంచి ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఐసోలేషన్?కు వచ్చినట్లు వైద్యులు వెల్లడించారు. పరిస్థితి విషమించిన తర్వాత ఐసోలేషన్‌కు రావడం వల్లనే మృతుల సంఖ్య పెరుగుతోందని చెప్పారు. కాగా, మృతు సంఖ్య పెరుగుతండడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కరోనా బాధితుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

కొవిడ్-19తో సీనియర్ నటుడు కన్నుమూత

బెంగళూర్, మే 7: : కరోనా సెకండ్ వేవ్ సాధారణ ప్రజలతో పాటు సెలబ్రిటీలు, సినీ నటులనూ బలితీసుకుంటోంది. వైరస్ తో అంతకంతకూ మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. కొవిడ్-19తో బాధపడుతూ కన్నడ సీనియర్ నటుడు శంకానంద అరవింద్(70) మరణించారు. పదిరోజుల కిందట ఆయనకు వైరస్ సోకగా బెంగళూర్ లోని విక్టోరియా మెమోరియల్ ఆస్పత్రిలో చేరారు.కొవిడ్ చికిత్స పొందుతున్న అరవింద్ కు శుక్రవారం ఒక్కసారిగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవడంతో పాటు చికిత్సకు సహకరించని పరిస్థితి నెలకొనడంతో కొద్దిసేపటికే తుదిశ్వాస విడిచారు. కన్నడ సినిమాలో ప్లేబ్యాక్ సింగర్ గా పేరొందిన ఆయన భార్య రమ ఇటీవల మరణించారు. అనుభవ, అగంతక, అపరిచిత, శంకనంద, హువు వంటి పలు విజయవంతమైన కన్నడ చిత్రాల్లో అరవింద్ నటించారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

-వరి పంటలను పరిశీలించిన అధికారులు

రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 7 (నేటినిజం ప్రతినిధి):: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బండ పల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్ రెడ్డి అన్నారు, గురువారం కురిసిన అకాల వర్షానికి చందుర్తి మండలంలో బండపల్లి గ్రామం లో దెబ్బతిన్న వరి పంటలను శుక్రవారం వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ తో ఎంపిటిసి గడ్డం గడ్డం రణధీర్ రెడ్డి పరిశీలించారు, ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ అకాల వర్షంతో కోతకు వచ్చిన వరి పంట దెబ్బతిన్నదని, అలాగే తూకానికి సిద్ధంగా ఉన్నా ధాన్యం కూడా తడిసి ముద్దయింద న్నారు, పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలని ఎంపిటిసి రణధీర్ కోరారు, పంట నష్టపోయిన వివరాలను ప్రభుత్వానికి అందజేస్తామని విస్తీర్ణ అధికారి రమేష్ తెలిపారు, అలాగే జోగాపూర్, కిష్టంపేట, సనుగుల, రామరావు పల్లి తదితర గ్రామాల్లో నష్టపోయిన పంటలను అధికారులు పరిశీలించారు

ఫినో పేమెంట్స్ బ్యాంక్ డిపాజిట్ పరిమితి 2 లక్షలకు

హైదరాబాద్ , మే 7: ఆర్‌బిఐ యొక్క సవరించిన మార్గదర్శకానికి అనుగుణంగా ఫినో పేమెంట్స్ బ్యాంక్ తన ఖాతాదారులకు రోజు ఖాతా బ్యాలెన్స్ పరిమితిని ?2 లక్షలకు పెంచింది. 2020 ఆర్థిక సంవత్సరం, నాల్గవ త్రైమాసికంలో లాభదాయకంగా మారిన ఈ బ్యాంకు 2021 మే 1 వ తేదీ నుంచి అమలులోకి వచ్చిన పరిమితితో లైవ్ అయింది. 2014 లో ఆర్‌బిఐ జారీ చేసిన ప్రారంభ చెల్లింపుల బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం, డిపాజిట్ పరిమితిని 1 లక్షగా నిర్ణయించారు. ఏప్రిల్ 7, 2021 నాటి ఆర్‌బిఐ నుండి వచ్చిన నోటిఫికేషన్ ఇలా పేర్కొంది, ''పేమెంట్స్ బాంక్స్ పనితీరును సమీక్షించిన తరువాత మరియు ఆర్థిక చేరిక కోసం వారి ప్రయత్నాలను ప్రోత్సహించిన తరువాత, రోజు చివరిలో గరిష్ట బ్యాలెన్స్ పరిమితిని ఒక్కొక్క వినియోగదారునికి 1 లక్ష నుండి 2 లక్షలకు పెంచాలని నిర్ణయించారు.'' వినియోగదారులు సమీప ఫినో బ్యాంకింగ్ పాయింట్ వద్ద డిపాజిట్ చేయవచ్చు, విత్ డ్రా చేసుకోవచ్చును మరియు మనీ ట్రాన్స్ఫర్ లావాదేవీలు చేయవచ్చు. వినియోగదారులు సమీప ఫినో బ్యాంకింగ్ పాయింట్ వద్ద డిపాజిట్ చేయవచ్చు, ఉపసంహరించుకోవచ్చు మరియు డబ్బు బదిలీ లావాదేవీలు చేయవచ్చు. మహమ్మారి సమయంలో అనుకూలమైన బ్యాంకింగ్ సేవలను పొందటానికి, ఏదైనా బ్యాంక్ యొక్క వినియోగదారులు

https://fino.latlong.in/ అనే యుఆర్ఎల్ పై క్లిక్ చేయడం ద్వారా లేదా 9008890088 పిన్ కోడ్ కు ఎస్ఎమ్ఎస్ పంపండి లేదా ఫినో పాయింట్లను దగ్గరగా కనుగొనడానికి పేర్కొన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు. కొత్త డిపాజిట్ పరిమితి నుండి రోల్ అవుట్ ప్రకటించినట్లు ఫినో పేమెంట్స్ బ్యాంక్, సిఒఒ ఆశిష్ అహుజా చెప్పారు. "ఆర్‌బిఐ ఆదేశాన్ని అనుసరించి, మేము మా ప్రక్రియలు వ్యవస్థలను నవీకరించాము మే 1 న లైవ్ చేసాము. పెరిగిన డిపాజిట్ పరిమితి మా వినియోగదారులకు వారి ఖాతాలో ఎక్కువ డబ్బు ఆదా చేయడానికి అనుమతిస్తుంది. అంతేకాకుండా, మా పార్టనర్ బ్యాంకుతో మా ప్రస్తుత స్వీప్ ఖాతా విధానం కొనసాగుతుంది, దీనిలో వినియోగదారులు 2 లక్షలకు మించి నిధులను ఆదా చేయవచ్చు." ఫినో ఖాతాలో 2 లక్షల వరకు, ప్రస్తుతం ఉన్న పొదుపు వడ్డీ రేటు వర్తిస్తుంది

కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఢీ - ఇద్దరు ట్రాక్‌మెన్ల దుర్మరణం..

మహబూబాబాద్, మే 7: జిల్లా కేంద్రం శివారులో ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఇద్దరు ట్రాక్‌మెన్లను ఢీకొట్టింది. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. మహబూబాబాద్ శివారు ప్రాంతంలో ఎండీ పాషా(40), కమలాకర్ చారి(36) కలిసి ట్రాక్‌పై పనులు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో ఒకటో ట్రాక్‌పై రైలు రావడంతో.. రెండో ట్రాక్‌పైకి వెళ్లారు. ఆ సమయంలోనే విజయవాడ నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ వేగంగా వచ్చి ఇద్దరు ట్రాక్‌మెన్లను ఢీకొట్టడంతో వారు చనిపోయారు. ఒకేసారి రెండు రైళ్లు రావడం, ట్రాక్‌మెన్లు గమనించకపోవడంతోనే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు.

జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కోవిడ్ పోలీస్ సహాయక కేంద్రం ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 7 (నేటినిజం ప్రతినిధి):: ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు మరింత మెరుగు ఐన సేవలు అందించడం కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో కోవిడ్ బాధితులకు సహాయం అందించేందుకుగాను పోలీసు శాఖ ఏర్పాటు చేసిన పోలీస్ సహాయ కేంద్రన్నీ (హెల్ప్ డెస్క్) డాక్టర్ ఏం. మురళీధర్ రావు మెడికల్ సూపరిడెంట్ , సిరిసిల్ల టౌన్, రురల్ సి.ఐ లు అనిల్ కుమార్,ఉపేందర్ లతో కలసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో, ఆందోళనతో ఆసుపత్రికి వచ్చే కోవిడ్ బాధితులకు వారి సహాయకులకు ఆసుపత్రిలో లభించు వైద్య సౌకర్యాలు, ఇతర సేవల గురించి సమాచారం ఇవ్వటానికి జిల్లా ఆసుపత్రి లో పోలీసు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్ల తెలిపారు. ఈ కేంద్రంలో పోలీసు శాఖకు చెందిన అధికారితో పాటుగా వైద్య విభాగం వారు అందుబాటులో ఉంటూ, ఆసుపత్రిలో కోవిడ్ వైద్యం, సదుపాయాల గురించి కావలసిన సమాచారం ఇస్తారని 24 గంటలు అందుబాటులో ఉంటారని అధికారి తెలిపారు. ప్రజలు కోవిడ్ అంటురోగం గురించి ఆందోళన చెందకుండా జాగ్రత్తలు తీసుకోవడం పైనే శ్రద్ధ ఉంచాలని, మాస్కు ధరించడం, భౌతిక దూరం పాటించడం, చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా ప్రభుత్వం ఆదేశాలు, వైద్యుల ఆరోగ్య సూచనలు పాటించాలని ప్రత్యేకంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏం. మురళీధర్ రావు మెడికల్ సూపరిడెంట్ సిరిసిల్ల టౌన్, రూరల్ సి.ఐ లు అనిల్ కుమార్,ఉపేందర్ ,స్పెషల్ బ్రంచ్ ఎస్.ఐ పరుశురాం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

భారత సముద్రజలాల నుంచి 24వేల కేజీల వ్యర్థాల తొలగింపు

హైదరాబాద్ , మే 7: ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం మన సముద్రాలు, మహాసముద్రాల్లో ప్రతీ సంవత్సరం 80 లక్షల టన్నుల ప్లాస్టిక్ చెత్త చేరుతోంది. పసిఫిక్ మహాసముద్రంలో ఇలాంటి వ్యర్థాలన్నీ ఒక చోట చేరి, దాదాపు ఇరాన్ దేశమంత విస్తీర్ణంలో ఒక ప్యాచ్ తయారైంది. భారతదేశం చుట్టూ ఉండే సముద్ర జలాల్లోకి ఏటా 6 లక్షల టన్నుల వ్యర్థాలు చేరుతున్నాయి. నీటి లోపల పేరుకుంటున్న ఈ వ్యర్థాల కారణంగా ఏటా 10 లక్షలకు పైగా సముద్ర జీవులు, పక్షులు ప్రాణాలు కోల్పోతున్నాయి. అదృష్టవశాత్తు మన ప్రపంచంలో కొంతమంది మంచి వ్యక్తులు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అలుపెరగని కృషి చేస్తున్నారు. హిస్టరీ టీవి 18' లో ప్రతీ సోమవారం రాత్రి 8 గంటలకు ప్రసారం అవుతున్న అత్యంత విజయవంతమైన సిరీస్ ఓఎమ్‌జీ! యే మేరా ఇండియాలో'లో విశాఖపట్నానికి చెందిన సుభాష్ చంద్రన్, పద్మావతి మాదిపల్లిని కలుసుకోండి. ఈ జంట తమ గజఈతగాళ్ల బృందంతో కలిసి రుషికొండ బీచ్లో 20,000 గంటల పాటు సముద్ర గర్భంలోకి వెళ్లి 23,800 కేజీల వ్యర్థాలను నీటి నుంచి తొలగించింది. ప్రధాని నరేంద్రమోదీ తన రేడియో షో మన్ కీ బాత్లోనూ వారిని ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ఉన్న నమ్మశక్యంకాని వ్యక్తులను చూపుతూ ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాల్లో ముంచుతూ ప్రతీ సీజన్లో కొత్త ప్రమాణాలు నెలకొల్పుతోంది 'ఓఎమ్‌జీ! జవష్ట్ ఓవతీజీ ఎనిటతిజీ' సిరీస్. ఇప్పుడు ప్రతీ సోమవారం రాత్రి 8 గంటలకు ప్రసారమవుతున్న ఏడో సీజన్లో అతి తక్కువ డైవింగ్ సామగ్రి ఉపయోగిస్తూ, చెత్త సేకరించేందుకు నెట్ బ్యాగ్స్ ఉపయోగిస్తూ తమ బృందం చేస్తున్న పనిని సుభాష్, పద్మావతి వివరించనున్నారు. మన సముద్రాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఆలోచనతో 2019 నుంచి చేపట్టిన కార్యకలాపాలు, తన డైవింగ్ అనుభూతి గురించి సుభాష్ చెప్పే మాటలను ప్రేక్షకులు ఆలకించవచ్చు. ఈ సోమవారం రాత్రి 8 గంటలకు వైజాగ్ ఎకో డైవర్స్‌తో పాటు, అబ్బురపరిచేలా నీటి లోపల డ్యాన్స్ చేసే రాజ్కోట్కు చెందిన హైడ్రోమన్, ప్రపంచంలోని అతి పురాతనమైన ఆత్మ రక్షణా విద్యల్లో ఒకటైన సిలాంబాన్ని ఆచరిస్తున్న వ్యక్తిని చూడండి. హిస్టరీ టీవి 18'లో ప్రతీ సోమవారం రాత్రి 8 గంటలకు చూడండి ఓఎమ్‌జీ! యే మేరా ఇండియాలో

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం



రాజన్న సిరిసిల్ల ,ఖమ్మం, మే 7 (నేటినిజం ప్రతినిధి):: చందుర్తి మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ షిరిడి సాయి బాబా ఆలయ వార్షికోత్సవం శుక్రవారం కోవిడ్ నిబంధనల మధ్య ఘనంగా నిర్వహించారు, ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవాన్ని పెద్ద ఎత్తున భక్తుల మధ్య నిర్వహిస్తుండగా కరోనా నేపథ్యంలో కొంతమంది భక్తుల మధ్య వార్షికోత్సవం నిర్వహించారు, ఆలయ కమిటీ చైర్మన్ మోతె బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు, అర్చకులు సద్గుణ చారి ఆధ్వర్యంలో సాయిబాబా కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో దెబ్బటి వెంకన్న, పోతరాజు రవి, పిట్టల బాబు తదితరులు పాల్గొన్నారు,

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.